తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

02 మే 2025

సంపుటి : 2

సంచిక : 295

పేజీలు : 12

వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

02 మే 2025

సంపుటి : 2

సంచిక : 295

పేజీలు : 12

వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# సమ్మె ఆలోచన విరమించుకోండి

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే1(**తరంగాలు**)
ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే

మిగతా 2లో

## కార్మికులను ఆదుకునే బాధ్యత మాదే

- ఇసుక కొరత లేకుండా చేశాం
- శ్రీసిటీ, కర్నూలుతో ఆస్పత్రుల నిర్మాణం
- నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు



## రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

- కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తా తేలింది
- మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



2లో

## రాజ్‌నాథ్‌తో అమెరికా రక్షణమంత్రి సంభాషణ

భారత్‌కు సంఘీభావం ప్రకటించిన మంత్రి



2లో

## రాష్ట్రాభివృద్ధిలో ఉపాధి హామీ పథకం వెన్నెముకలా నిలిచింది

- శామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఉపాధి హామీ పథకం ద్వారా 75.23 లక్షల మందికి సొంత ఊళ్లలోనే ఉపాధి
- నీటి సంక్షోభ నివారణకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తాం
- శిథిలమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పంచాయతీరాజ్ నిధులే ప్రాణం పోశాయి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



## పతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

- వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
- ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం
- ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది,
- బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం..
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



మహబూబ్‌నగర్,మే1(**తరంగాలు**)
ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు

- మిగతా 2లో పేజీలో

## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం



2వేలు తగ్గిన బంగారం ధర

2లో

## అమరావతి పునరుజ్జీవం మన అదృష్టం



గన్నవరం నేతలతో మంత్రి అనిత సమీక్ష

2లో

## కార్మికులను ఆదుకునే బాధ్యత మాదే



నెల్లూరు,మే1 కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్మికులకు వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీ సిటీ, కర్నూలులలో ఆసుపత్రులను నిర్మిస్తున్నామన్నారు. గతంలో ఇసుక దొరకకపోవడంతో కార్మికుల చాలా ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పిస్తోందని సీఎం పేర్కొన్నారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

హైదరాబాద్,మే1 బగారం ధరల పెరుగుదలతో దాదాపు 15శాతంకొనుగోళ్లు పడిపోయాయని నివేదికలు వెల్లడించిన వేళ ధరలు దిగి వచ్చాయి. అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌-టైమ్‌ గరిష్ఠానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్‌ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కన్పించడం, డాలర్‌ విలువ బలపడుతుండటంతో పుత్తడికి గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. గురువారం ఒక్క రోజే 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.2,180 తగ్గి రూ.95,730 (10 గ్రాములకు) పలుకుతోంది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో వరుసగా రెండో రోజు పుత్తడి ధర దిగొచ్చినట్లు- పేర్కొంటు-న్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు- తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బుధవారం బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4,000 కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16,000 కోట్లు-గా ఉండొచ్చని ఆలిండియా జువెలర్స్‌ అండ్‌ గోల్డ్‌స్మిత్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు పంకజ్‌ అరోరా వెల్లడించారు.

## రాజ్‌నాథ్‌తో అమెరికా రక్షణమంత్రి సంభాషణ

న్యూఢిల్లీ,మే1 భారత రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ కు అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సేత్ ఫోన్ ద్వారా మాట్లాడారు. జమ్మూ, కశ్మీర్ పహల్గాంలో అమాయక పౌరులను చంపడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారత పౌరులకు జరిగిన నష్టానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అమెరికా భారతదేశంతో సంఘీభావంగా నిలుస్తుందని చెప్పారు. భారతదేశం తనను తాను రక్షించుకునే హక్కుకు అమెరికా ఎప్పుడూ మద్దతు ఇస్తుందని కార్యదర్శి హెగ్సేత్ అన్నారు. ఉగ్రవాదంపై భారతదేశం చేస్తున్న పోరాటంలో అమెరికా ప్రభుత్వం యొక్క సంపూర్ణ మద్దతును ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్.. పాకిస్థాన్ ఎంతో కాలంగా చేస్తున్న అకృత్యాలని పీట్ హెగ్సేత్ కు వివరించారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చే చరిత్రను కలిగి ఉందని రాజ్ నాథ్ వివరించారు. ప్రపంచ సమాజం ఇలాంటి దారుణమైన ఉగ్రవాద చర్యలను స్పష్టంగా, నిస్సందేహంగా ఖండించడం పిలుపునివ్వడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

## దూకుడు పెంచిన ఎసిబి

### ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 21 కేసులు

హైదరాబాద్,మే1 తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. అవినీతి, అక్రమాస్తుల విషయాల్లో కేసుల నమోదుతో దూసుకెళ్తుంది. కేవలం ఒక్క ఏప్రిల్ నెలలో మొత్తం 21 కేసుల నమోదు అయ్యాయి. 13 ఏసీబీ ట్రాప్ కేసులు, 2 అక్రమాస్తుల కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 2 ఆశ్చర్యపరిచే తనిఖీ కేసులు, 2 సాధారణ కేసులు చేసినట్లు- ప్రకటించింది. 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు అరెస్ట్, రిమాండ్ చేయబడ్డారు. కాగా, 5. 02 లక్షల సొమ్మును ఏసీబీ సీజ్ చేసింది. ఒక అధికారి ఇంట్లో సోదాలు చేసి 3.51 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించింది.

మాజీ ఊకఈ హరిరామ్ అక్రమాస్తులు మార్కెట్ వాల్యూ ప్రకారమ్ 13.50 లక్షల ఆస్తులుగా గుర్తించారు. లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు పేర్కొన్నారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

(మొదటి పేజి (తరువాయి)



ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు.

కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు



ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## అమరావతి పునరుజ్జీవం మన అదృష్టం



**విజయవాడ,మే1 అమరావతికి మళ్లీ పునరుజ్జీవం జరగడం మన అదృష్టమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 2019 నుంచి 2024 వరకు అమరావతిని నాశనం చేశారని మండిపడ్డారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా ప్రారంభమైన అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి గురించే పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎంగా నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం జరగడం ఇది చాలా శుభ సూచకమని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమరావతి పర్యటన సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి వస్తున్నారని తెలిపారు.**

## రాష్ట్రాభివృద్ధిలో ఉపాధి హామీ పథకం వెన్నెముకలా నిలిచింది



మంగళగిరి, భీమోదయం:

'మద్యపానాన్ని నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వ పాలకులు సారాయి సాణువుల మీద కోట్లు కూడబెట్టార'ని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మద్యం తయారు చేసి, మద్యం అమ్మి, మద్యం మీద వచ్చే ఆదాయంలో దాదాపు రూ.3200 కోట్లు దోచుకున్నట్లు ఇప్పటి వరకూ తేలిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో శిథిలమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పంచా యతీరాజ్ నిధులే ప్రాణవాయువులా మారాయని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకలా నిలుస్తోందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద రూ.10,669 కోట్లు ఖర్చు చేశామని, 75.23 లక్షల కార్మికులకు సొంత గ్రామాల్లోనే ఉపాధి కల్పించామని వెల్లడించారు. ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కండ కరిగించి, రక్తం ధారపోసే శ్రామికుడే లేకపోతే దేశ ప్రగతి ముందుకు సాగదని, దేశ అభివృద్ధిలో భాగమవుతున్న ప్రతి శ్రామికుడికి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మే డే సందర్భంగా నేటి నుంచి ఉపాధి హామీ పథకం కూలీలు అనే పేరును ఉపాధి హామీ శ్రామికులుగా మారుస్తున్నట్లు చెప్పారు. గురువారం మంగళగిరిలో మేడే సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉపాధి శ్రామికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గ్రామాలే దేశాభివృద్ధికి పట్టుగొమ్మలు. నాకు పల్లెలు అంటే విపరీతమైన ఇష్టం. గ్రామాలు బాగుండాలని నిరంతరం ఆకాంక్షిస్తాను. శ్రమ విలువ నాకు తెలుసు కాబట్టి ఉపాధి శ్రామికుల విలువ నాకు తెలుసు. కండలు కరిగించేవారు లేకపోతే మన దేశంలో కట్టడాలు ఉండవు, హరితహారాలు ఉండవు, పచ్చదనం ఉండదు. అందుకే శ్రమపడే వారిని ఈ దేశాన్ని నిర్మించే శ్రామికుడిగా గుర్తించాలి. కార్మిక దినోత్సవాన మిమ్మల్ని ఉపాధి కూలీలుగా కాకుండా దేశ నిర్మాణంలో చమటోడ్చే శ్రామికులుగా గుర్తిస్తున్నాం. ఈ రోజు నుంచి మిమ్మల్ని ఉపాధి శ్రామికులుగానే పిలుస్తాం. అందులో రూ. 6,194 కోట్లు వేతనాలకే ఖర్చు చేశాం. ఏ స్థాయిలోనూ లంచాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం వల్ల గతంలో రూ.150 మించని వేతనాలు ఇప్పుడు రూ.307కి పెంచి ఇవ్వగలుగుతున్నాం. ఈ పనులకు రూ. 4,023 కోట్లు మెటీరియల్ కోసం ఖర్చు చేశాం. ఉపాధి శ్రామికుల కష్టం గ్రామాభివృద్ధికి బాటలు వేస్తోంది.

## రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

హైదరాబాద్,మే1 రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు.

## పతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# ఘనంగా మేడే దినోత్సవం వేడుకలు

### సిఐటియులో అమాలి సంఘం, ఆటో సంఘం చేరికలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



ఫర్ గడ్ ప్రతినిధి,మే 1,(తరంగాలు): మండలంలోని తిమ్మంపేట, తిమ్మాపూర్, హిమ్మత్ నగర్, తీగారం గ్రామాలలో మేడే కార్మికుల దినోత్సవం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ కార్మిక హక్కులు కాపాడాలంటే సిఐటి కార్మిక సంఘం ఒక్కటే అన్నారు. సిఐటియు కార్మిక సంఘం చేస్తున్న కార్మిక హక్కుల గురించి పోరాటాల గురించి ఆకర్షితులై తిమ్మంపేట గ్రామానికి చెందిన అమాలి సంఘం, ఆటో కార్మిక సంఘం పలువురు కార్మికులు గురువారం సిఐటియు కార్మిక సంఘంలో చేరడం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య కార్మిక సంఘాలను సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. సిఐటిలో చేరిన అధ్యక్షులు గాదె శంకర్, ఉపాధ్యక్షులుగా తాళ్ల పెల్లి రమేష్ ,ఇల్లందుల కృపాసాగర్, కార్యదర్శి మండల యాదగిరి, 8 మంది కమిటీ సభ్యులు చేరడం జరిగింది. అలాగే అమాలి సంఘం అమాలి యూనియన్ సిఐటి లో చేరిక అధ్యక్షులు ఇంతల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా అబ్రమైన మల్లయ్య ,పెండ్లి నరసింహులు, కార్యదర్శి కమిటీ సభ్యులుగా 13 మంది చేరడం జరిగింది. సిఐటియు సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

# మేడే స్ఫూర్తితో పోరాడాలి

### సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం.సాగర్





వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 1,(తరంగాలు) మేడే స్ఫూర్తితో కార్మికులు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాడాలని సీ ఐ టీ యూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం. సాగర్ పిలుపునిచ్చారు.గురువారం మేడే సందర్భంగా రంగశాపేట వరంగల్,సంగెం మండల కేంద్రంలో జరిగిన మేడే ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పాలనలో కాపాడుకోవలసిన గత్యంతరం ఏర్పడిందన్నారు.కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను దొడ్డిదారిలో ఆమోదించుకొని అమలు చేయజూస్తుందన్నారు.కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం యాజమాన్యాల కొమ్ము కాయడమే అన్నారు.లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులు సంఘం పెట్టుకోవడానికి సమ్మె చేయడానికి హక్కులు కఠినతరం అవుతాయన్నారు.లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా అన్ని ఉద్యోగ,కార్మిక సంఘాల ఆద్వర్యంలో మే 20 న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు రవి కుమార్, సాయిలు,రఘుపతి,స్వప్న, యాకయ్య, డీ రాజు,శ్రీనివాస్ బాబు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేఖరి తల్లీ కూన సరోజన పార్థివదేహానికి చిలువేరు సమ్మి గౌడ్ నివాళులు



కేసముద్రం,మే 01,(తరంగాలు)కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కూన శ్రీను, సతీష్ ల మాతృమూర్తి సరోజన మరణించగా వారి పార్థివ దేహాన్ని సంద ర్శించి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఘన నివాళులర్పి ంచారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో కొండేటి కళాధం ,ఎసల్ల సత్యనారాయణ, మోరపాక జగన్, చంద్రగిరి వంశీకృష్ణ, గాజుల రవి, కమటం స్వామి కొంతం రవి తదితరులు ఉన్నారు.

# పెనుగొండ ఆనిముత్యాలకు అభినందనలు

### మండల విద్యాశాఖాధికారి కే.యాదగిరి




కేసముద్రం,మే 01,(తరంగాలు)
పదిఫలితాల్లో పెనుగొండ సెకండరీ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారన్నారు కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కే.యాదగిరి. ఫస్ట్ క్లాస్‌లో చాపర్తి స్నేహ 573 మార్కులు సాధించిందని, సెకండ్ ర్యాంక్‌లో షేక్ చాంద్ సలాం 550 మార్కులు, థర్డ్ ర్యాంక్ మండల యశ్వంత్ సాయి 549 మార్కులు సాధించారని చెప్పారు. టెన్త్ క్లాస్‌లో 500 పైచిలుకు మార్కులు 14 మంది సాధించారన్నారు. ఈ సందర్భంగా.. పెనుగొండ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన... ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫలితాలు వచ్చేందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివితే మెరిట్ మార్కులు సాధిస్తారని అన్నారు. పాఠశాలలో టెన్త్ క్లాస్‌లో 42 మంది ఉంటే.. 42 మంది పాస్ అయ్యారని వంద శాతం రిజల్ట్ సాధించిన పాఠశాలగా పెనుగొండ నిలిచిందన్నారు. విద్యార్థులు పదో తరగతి తర్వాత తీసుకునే నిర్ణయాలు కీలకమైనవని అవే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని ఎంఈవో యాదగిరి తెలిపారు. మెరిట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు వచ్చే అవకాశాలు ఉన్నాయని 500పైబడి మార్కులు సాధించిన వారంతా బాసర ట్రిపుల్ ఐటీకి అప్లయ్ చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో తీసుకునే గ్రూపులు మీకు నచ్చినవి ఇష్టమైన సబ్జెక్ట్‌పై చదవాలన్నారు. ఎవరి ప్రోద్భలంతోని చదివినా అది నిరర్థకమన్నారు. విద్యార్థులకు ఇష్టమైన గ్రూప్స్ చదవే స్వేచ్ఛని కల్పించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపిస్తే.. మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, చదువుతో పాటు జీవిత పాఠాలు, సభ్యత సంస్కారం నేర్పిస్తారని చెప్పారు. ప్రభుత్వ బడి పిల్లలు.. ప్రతిభ గల పిడుగులు అనే విషయాన్ని పెనుగొండ పాఠశాల విద్యార్థులు నిజం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, హుస్సేన్, యువజన నాయకులు ప్రవీణ్, శరత్ పాల్గొన్నారు.

# నూతన దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





కేసముద్రం, మే 01, (తరంగాలు)
కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్లో విశ్వబ్రాహ్మణ సంఘం నూతనంగా నిర్మించబోతున్న శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వరాలయం మరియు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయము మరియు శ్రీ సరస్వతి దేవి అమ్మవార్ల నూతన దేవాలయములకు గాను గురువారం భూమి పూజ శిలా న్యాస శంకుస్థాపన మహోత్సవ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొనడం జరిగింది, వారితోపాటు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారి వెంకన్న, దస్రు నాయక్, శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్నారు.
అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మురళి నాయక్ ను శాలువాతో సత్కరించడం జరిగింది, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి గొప్ప మహోత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులకు మరియు కమిటీ సభ్యులను అభినందించారు. ఇంతటి గొప్ప కార్యక్రమం చేయాలంటే చాలా కష్టతరమైన కార్యచరణ ఎంతో కష్టంతో కూడుకున్న కార్యక్రమం చేపట్టారు అని మీరంతా సమైక్యంగా ఉండి ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని అప్పుడే అనుకున్న కార్యచరణ సిద్ధిస్తుందని కమిటీ సభ్యులను అభినందించారు. కేసముద్రం విలేజ్ విశ్వబ్రాహ్మణులు చేపట్టిన ఈ పుణ్య కార్యానికి గ్రామస్తులు మరియు ప్రతి ఒక్కరూ ఈ పుణ్య కార్యక్రమములో పాలుపంచుకోవాలని దేవాలయాల నిర్మాణం కొరకు అందరూ సహకరించాలని అన్నారు. మూడు గుడుల నిర్మాణం మొత్తం కృష్ణశిల రాతి శిలలతో నిర్మాణం జరుగుతుందని మూడు గుల్ల నిర్మాణం ఖర్చు 81 లక్ష రూపాయలు కేవలం గుల్ల నిర్మాణానికి వెచ్చిస్తున్నామని గుడి నిర్మాణ కమిటీ తెలిపారు. ఈ అత్యంత అద్భుతమైన దేవాలయాల గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు అందరూ సహకరించి ఈ నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సంకేపల్లి నారాయణరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, లక్కాకుల నరసయ్య, బుర్ర నాగిరెడ్డి, కమటం సురయ్య, కనుకుల రాంబాబు, మరియు విశ్వబ్రాహ్మణ సంగం సభ్యులు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల టాపర్లనుసన్మానించిన మండలపరిషత్ అభివృద్ధి అధికారి



జఫర్గడ్ ప్రతినిధి, మే 1,(తరంగాలు): పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తమ్మడపల్లి -జిఉన్నత పాఠశాల విద్యార్థినులను జఫర్ గడ్ మండల పరిషత్ అభివృద్ధిఅధికారి సుమన్ శాలువలతో సత్కరించారు.గురువారం తమ్మడపల్లి -జి ఉన్నత పాఠశాలలో వేసవి కరాటే శిక్షణ శిబిరాన్నిఎంపీడీఓ ప్రారంభించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాలకు చెందిన చిలువేరు మౌనశ్రీ
567 మార్కులు సాధించి మండలంలో
ద్వితీయ స్థానంను పొందడం జరిగింది.అదే విధంగా సముద్రాల తేజస్విని 559 మార్కులు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా వీరిరువురిని ఎంపీడీఓశాలువలతో సన్మానించారు.
ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీడీఓ పేర్కొంటూ ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రహించాలన్నారు.అదేవిధంగా పాఠశాలలో మొత్తం 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా12 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్ ఉపాధ్యాయుడు సురేష్ ,కరాటే కోచ్ అన్నెపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
శుక్రవారం 2-5 -2025

# సిపిఎం సిఐటియు ఆధ్వర్యంల ఘనంగా 139 వ మేడే వేడుకలు..

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న జల్లే జయరాజ్ సిఐటియు మండల కార్యదర్శి.



కేసముద్రం, మే 01,( తరంగాలు)

గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి డిజె సౌండ్ తో ర్యాలీ ప్రారంభమై వివిధ సెంటర్లో చికాగో అమరవీరుల ను స్మరిస్తూ వారి ఆశయాలను కొనసాగించాలని నినదిస్తూ మేడే జెండాలను చేబుని మేడినుు ఘనంగా నిర్వహించినారు. పార్టీ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న అరుణ పతాకాన్ని ఎగురవేసినారు. సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మార్కెట్ సెంటర్లో మేడే పథకాన్ని ఆవిష్కరించడం అయినది. బొబ్బల యాకుబ్ రెడ్డి మార్కెట్ సెంటర్ లో సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించడం అయినది. రైతు సంఘం పతాకాన్ని రైతు సంఘం మండల అధ్యక్షులు నీరు జలంధర్ మార్కెట్ సెంటర్లో ఆవిష్కరించినారూ పొట్టి శ్రీరాములు సెంటర్లో సిఐటి అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు గుడెల్లి రాజు అరుణ పతాకాన్ని ఆవిష్కరించినారు. అమరవీరుల స్తూపం సెంటర్ లో సిపిఎం పార్టీ పథకాన్ని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చాగంటి కిషన్ ఆవిష్కరించినారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ముల్క మురళి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీ సెంటర్లో తెలంగాణ మున్సి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు మంగీలాల్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించినారు. అంబేద్కర్ సెంటర్లో బిల్డింగ్ రంగం మండల కార్యదర్శి గుంజపుడుగు శ్రీను బిల్డింగ్ గురంగం పతాకాన్ని ఆవిష్కరించినారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు సోమరభి ఎల్లయ్య వైఎస్సార్ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించడమైనది. అన్నారంలో సిపిఎం పార్టీ పథకాన్ని బండి దర్గయ్య ఆవిష్కరించినారు. ఇంటికన్నెలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ముద్రకుల శ్రీను అరుణ పథకాన్ని ఆవిష్కరించినారు. అమీనాపురంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ముద్రకుల సారే ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ పథకాన్ని ఆవిష్కరించినారు. కలువల గ్రామంలో సిపిఎం పార్టీ అరుణ పతాకాన్ని గ్రామ శాఖ కార్యదర్శి తాడ బోయిన లింగమ్మ ఆవిష్కరించినారు. విలేజ్ లో భవననిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో వేల్పుగొండ సావిత్ర జ్యోతి శేఖర్ జల్లం పెల్లి సుధాకర్ జెల్లంపల్లి శ్రీను జల్లంపల్లి సాయిబాబా కొమ్ము భాస్కర్ టేకుల శ్రీను గుండె రాంచందర్ జ్యోతి యాకమ్మ ఆనంద్ చోటి గుండె యాకన్న అక్బర్ తదితరులు మేడే కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించినారు .

# మృతుల కుటుంబాలకు అండగా

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం.



తలకొండపల్లి.మే.01తరంగాలు ప్రతినిధి తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నూకం బాలమ్మ, భాషమోని మల్లేష్ మరియు మహమ్మద్ ఖదీర్ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకువెళ్లివారినిపరామర్శించి వారికి ఒక్కరొక్కరికి రూ. 3000/- చొప్పున 9000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్, తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు పెరుమాండ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, గోపాలి రమేష్,కుమ్మరిఆంజనేయులు, జూలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బీసీ కుల సంఘాలు బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీకి పుష్పాభిషేకం.



మే.01 కల్వకుర్తి.తరంగాలు ప్రతినిధి

కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ చిత్రపటానికి బీసీ సంఘాలు అన్ని కుల సంఘాలు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పుష్పాభిషేకం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేయడం భారతదేశంలోని ప్రతి ఒక్క కులానికి కూడా లాభం చేకూరుతుందని ఎవరి వాటా వాళ్లకు దక్కుతుందని సమన్యాయం జరుగుతుందని దాదాపు శతాబ్దం తర్వాత బీసీల కులగణన వేయడం ద్వారాన్యాయంజరగబోతుందని హర్షం వ్యక్తం చేశారు, కార్యక్రమానికి విచ్చేసిన బిసి సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు మేకల రాజేందర్, సదానందం గౌడ్, టి గోపాల్, పుట్టోజు రమేష్ బాబు, శ్రీనివాస్ ఆచారి, సోమోజి, గన్నోజు వేణుగోపాల్ చారి, పాల్గొన్నారు ఈ సందర్భంగా తల్లోజి ఆచారి మాట్లాడుతూ బీసీలకున్యాయంచేయాలనిస్వాతంత్రం వచ్చిన ఇన్నేళ్లకు ఒకప్రధానమంత్రిసంకల్పించడం చాలా గొప్ప విషయమని బిజెపి పార్టీ చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందనితెలియజేశారు.ఈసందర్భంగా భారత ప్రధానినరేంద్రమోడీకిహృదయపూర్వకకృతజ్ఞతలుతెలియజేశారు.బీసీ సంఘం నాయకులు అన్ని కులాల నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కాపాడుకుందాం

## సిపిఎం రంగశాయిపేట శాఖ కార్యదర్శి ఉసిల్ల కుమార్



వరంగల్ జిల్లా ప్రతినిధి,మే 1, (తరంగాలు)

ఖిలా వరంగల్ మండలం 42వ డివిజన్ నక్కలపల్లి రోడ్డు ఆర్టీవో ఆఫీస్ 200 ఫీట్ పరిధిలో గల 139 వ అంతర్జాతీయ మేడే దినోత్సవం పురస్కరించుకొని రంగసాయిపేట సిపిఎం పార్టీ శాఖ సభ్యుల ఆధ్వర్యంలో

సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఉసిల్ల కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మేడే జెండాలను ఘనంగా ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాటాల వల్లనే 8 గంటల పని దినాలను సాధించుకోవడం జరిగిందని అన్నారు.అమెరికా చికాకు నగరంలో 1886 మే 1న సమ్మె ఆనాటి పాలకులు కుట్రలు కుతంత్రాలు హింసాత్మక ఘటన వలన పోలీసు కాల్పుల్లో నలుగురు కార్మికులు మృతి చెందడం జరిగింది. అనేక మంది కార్మికులు రక్తం చిందించారన్నారు.12 గంటల పనిని పోరాటాల ద్వారా 8 గంటల పని దినాలను కార్మిక హక్కులను సాధించుకోవడం జరిగింది పోరాటి సాధించుకున్న కార్మిక హక్కులను చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ 10 సంవత్సరాల కాలంలో హక్కులను కాలరాస్తూ యాజమాన్లకు పెట్టుబడుదారులకు 29 కార్మిక చట్టాలను రద్దుచేస్తూ 4 లేబర్ కోడ్లను గా పార్లమెంట్లో చట్టాలను తయారు చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా యాజమాన్యాల చేతుల్లో బంధీలుగా చేస్తూ తీరని అన్యాయం చేశారన్నారు దేశవ్యాప్తంగా కార్మికులు వ్యతిరేకించాలని ఉసిల్ల కుమార్ అన్నారు.

ఈ కార్యక్రమం లో సిపిఎం ఖిలా వరంగల్ మండలం కమిటీ సభ్యులు నలిగాంటి అనిల్ శాఖ కార్యదర్శి నాయకురాలు మన్నూరి జ్యోతి శాఖ కార్యదర్శి తాటికాయల రత్నం శాఖ సభ్యులు నార్కుటీ,బాబు సింగారపు,ఆరోగ్యం,గణేష్, రమేష్, నాగరాజు,వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగాకేసముద్రం లోటిఆర్ పి కే ఎస్ యూనియన్ జండా ఆవిష్కరణ



కేసముద్రం మే 01, (తరంగాలు)

మహబూబాబాద్ డివిజన్ కేస ముద్రం సబ్ డివిజన్ లో జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ పంజాల రవీందర్, హాజరై జండా కార్యక్రమం నిర్వహిం చారు ఈ సందర్భంగా రవీందర్, మాట్లాడుతూ కార్మికులకు ఎల్లవేళలా ఏ ఆపద వచ్చినా అన్ని విధాల యూనియన్ అండదండలు ఉంటాయని ఎవరికి ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ %డ% సబ్ డివిజన్ టి ఆర్ వి ఎస్ కే యూనియన్ నాయకులు మరియు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కేసముద్రం సబ్ డివిజన్ కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది అన్నారు...




## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి



చెన్నారావుపేట మే 1 (తరంగాలు)
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గుల్లపల్లి అశోక్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడానికి గ్రామ ప్రజల సహకారంతో వాట్సప్ గ్రూప్ ద్వారా సేకరించిన 86 వేల రూపాయలను గురువారం గ్రామ ప్రజలతో కలిసి అందజేసిన ఉప్పరపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి అలాగే పులి దేవేందర్. మృతుడి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి గ్రామ ప్రజలందరూ మీకు ఎల్లవేళలా తోడుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, దొమ్మటి కార్తీక్, గుల్లపల్లి రమేష్ ,ఉద్యమకారుడు ఊడుగుల సాంబయ్య ,గుల్లపల్లి విజేందర్, ఆకుల సుమన్, గుల్లపల్లి నాగరాజు, గుల్లపల్లి మధు, గుల్లపల్లి శ్రీకాంత్, గుల్లపల్లి రాములు, గునిగంటి రమేష్ ,పాల్గొన్నారు

## బాల్య వివాహాలను నిర్మూలించాలి

**జిల్లా సంక్షేమ అధికారి రాజమణి**






వరంగల్/ మే 1/తరంగాలు :వరంగల్, బాల్యవివాహల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ జిల్లా సంక్షేమ అధికారి రాజమణి మాట్లాడుతూ 18 ఏళ్లలోపు వివాహం లేదా కలయిక - బాలికలపై అసమాన ప్రభావం చూపుతుంది. ఇది వారి విద్యను తగ్గిస్తుంది, ఆరోగ్యాన్ని రాజీ చేస్తుంది, హింసకు గురి చేస్తుంది, పేదరికంలో బంధిస్తుంది, వారి అవకాశాలను , సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది, అని అన్నారు బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహల నిర్మూలన కోసం భద్రకాళి ఆలయంలో షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వయంతో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. షేర్ స్వచందా సంస్థ ప్రతినిధి శిరీష అధ్యర్యంలో షేర్ సంస్థ సభ్యులు ప్రశాంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రకాళి ఆలయ ఈఓ, డి డబ్ల్యు ఓ , డీసిపీఓ శ్రీదేవి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వసుధ, ఏ హెచ్ టి యు సి ఐ వెంకన్న , ఏ ఎస్ఐ భాగ్యలక్ష్మి, చైల్డ్ లైన్ మౌనిక షేర్ సంస్థ ప్రతినిధులు కల్పనా గాయత్రి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్



చెన్నారావుపేట మే 1 (తరంగాలు)చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర కుమారస్వామి సోదరుడు అజ్మీర అనిల్ - లక్ష్మీప్రసన్న రిసెప్షన్ లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు. చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి గౌడ్,మాజీ సర్పంచ్ అమిరెడ్డి శంకరయ్య, పి. ఏ. సి. ఎస్ .మాజీ వైస్ చెర్మన్ రాజబోయిన దూడయ్య,మాజీ ఎంపీటీసీ అజ్మీర నంద్యా నాయక్,యువజన కాంగ్రెస్ మండల నాయకులు తప్పేట అఖిల్,
మంగళవారిపేట మాజీ ఎంపీటీసీ పూల్ సింగ్,మాజీ ఉప సర్పంచ్ రాగిరి కమలాకర్, సీనియర్ నాయకులు గోపతి కుమారస్వామి,నరిగే శ్రీనివాస్,చిన్నాల సూరయ్య,ఆరెల్లికు మారస్వామి,మిట్టపెల్లి స్వామి,అజ్మీర శ్రీనివాస్,సురేష్,రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది

# మేడే స్ఫూర్తితో హక్కులకై పోరాడాలి.

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్.**

**మేడే స్ఫూర్తితో హక్కులకై ఐక్యంగా పోరాటం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ కార్మికులకు పిలుపునిచ్చాడు.**



చెన్నారావుపేట మే 1 (తరంగాలు)
మేడే సందర్భంగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో సిపిఎం,సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ కార్మికుల పనికి తగ్గట్టుగా ప్రతిఫలం అందాలని, రోజుకు ఎనిమిది గంటల పని దినం మాత్రమే ఉండాలని 1886 మే ఒకటి నుండి నాలుగో తారీఖు వరకు చికాగో నగరంలో సాగిన పోరాటంపై పోలీస్ కాల్పులు, బాంబులతో కార్మికుల రక్తంతో ఎరుపెక్కిన ఎర్ర జెండా పోరాటం విశ్వవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం ప్రతిఘటన పోరాటాలకు దారి తీసింది అని ఆయన అన్నారు, దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మిక హక్కులను కాల రాస్తుందని మండిపడ్డారు, తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు, రోజుకు 12 గంటలు పని చేస్తున్నారు, జీతభత్యాలు పెంచడం లేదు, కెసిఆర్ ప్రభుత్వంలో కార్మికుల సమస్యలు పరిష్కరించలేదు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని వారు అన్నారు, పెట్టుబడుతారు లకు పెద్ద ఎత్తున రాయితులు ఇవ్వడానికి ప్రభుత్వ పోటీపడుతుందని, కానీ ఇక్కడి కార్మికులకు వేతనం పెంచడం లేదని ఆయన ఆవేదన చెందారు, పోరాడితే పోయేదేముంది, బానిస సంకెళ్లు తప్ప ప్రపంచ కార్మికులారా ఏకం కండి హక్కుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కాండని ఆయన ప్రజలకు, కార్మికులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మంతుర్తి ఐలయ్య, కుక్కల సతీష్, ఏనుగు తల నరేష్, చింతకింది వెంకన్న, గర్నపల్లి రాజు, పులి రవీందర్, సిఐటియు నాయకులు కాసాని రాజు,కుక్కల రాజు, కొయ్యడి రమేష్, బారపట్ల వీరేశం, బోయిని రాజు, ఊడుగుల రాజు, సౌరపు సరోజన, పూల్ సింగ్, వెల్దండ మల్లయ్య, కుక్కల సాంబరాజు, కుక్కల రాజు రవి,ఆరెల్లి సారయ్య, కోమ్మిడి రామరెడ్డి, ఈర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి పిలుపునిచ్చారు

చెన్నారావుపేట మే 1 (తరంగాలు)
మేడే సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో మరియు గ్రామాలలో చెన్నారావుపేట , పాపయ్యపేట, లింగగిరి, లింగాపురం, ఎర్ర జెండలు ఆవిష్కరణల సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం,సి ఐటియు,సంఘాలఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ. చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన వీరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని వారి హక్కులకు భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు భారతదేశానికి స్వతంత్రం వచ్చే 76 వసంతాలు గడిసిపోతున్న కేంద్రంలో 11 సంవత్సరాల కాలంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తుందని అలాగే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల శ్రమదోపిడి పెరిగిందని పెట్టుబడిదారీ వర్గాలకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాల సవరణతో పాటు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న పని గంటల తగ్గింపును ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు గ్రామపం చాయతీ కార్మికులు ఆశాలు అంగన్వాడి ఇతర రంగాల కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచకపోవడం దారుణమని అన్నారు అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ రైతు కూలీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల శ్రమ శక్తిని దోచుకు తింటున్నాయని పాలకవర్గంలో ఉన్నవాళ్లు వేల కోట్ల రూపాయలు సంపాదనకు తెగబడుతూ ప్రజలను అడ్డు విరుస్తూ రాజకీయ పబ్బం కడుపుకోవడం కోసం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను జో కొడుతున్నారని సంక్షేమ పథకాలు ఏ రోజు పేదలకు న్యాయం చేసేటివి కావాలని తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజలు వెంపర్లాడకుండా దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం రాబోయే రోజుల్లో విప్లవాన్ని జయప్రదంచేస కోవడంకోసంప్రజలందరూ ఐక్యంగా పోరాడి వారి హక్కులను కాపాడే కార్మిక వర్గానికి రాజ్యాధికారాన్ని ఇస్తే సమస్యలుపరిష్కారమవుతాయిఅని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.









సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ , చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి , బిల్లా భూపాల్ రెడ్డి, సిఐటియు నాయకులు అబ్బదాసి అశోక్ , కాట స్వామి , లచ్చక్క, రామక్క, సాంబ య్య, ఎల్ల స్వామి, సరిత, మమత, యశోద, రాజ్యలక్ష్మి, సప్న, వెంకటమ్మ, యాకయ్య, శ్రీను, రాజు, భాస్కర్, సుధాకర్, చెరలు, సరోజన, కూలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# చేగొమ్మ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్.

- రైతులు ఆందోళన చెందొద్దు..
- చివరిగింజ వరకు కొనుగోలు చేస్తాం..
- ధాన్యం తూర్పార పట్టి సిద్ధం చేయండి.
- నాణ్యతా ప్రమాణాలు పాటించి - మద్దతు ధర పొందాలి.



పాలేరు ఆర్సీ.01మే ( తరంగాలు) : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించి, ప్రభుత్వ మద్ధతు ధర, బోనస్ పొందాలని కూసుమంచి ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీ . గురువారం చేగొమ్మ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్లాల్లో ఉన్న ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రైతులు ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు. చివరి ధాన్యం గింజవరకు కొనుగోలు చేస్తామని, తేమశాతం 17 ఉండే విధంగా చూసుకోవాలని, ధాన్యంలో చెత్తాచెదారం లేకుండా ఉంచుకోవాలని కోరారు. వేసవి కాలంలో అకాల వర్షాలు పడే అవకాశం ఉందని, ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ నింబంధనల ప్రకారం ధాన్యం రైతులు సిద్ధం చేసిన 18 గంటల్లో కాంటాలు వేసి మిల్లర్లకు తరలించేందుకు సిద్ధంగా ఉందని. మిల్లర్ల ను, రైతులను, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టొద్దని, తరుగు పేరుతో రైతులను మోసం చేయొద్దు అని ఆమె అన్నారు. ఒకవేళ రైతులను మోసం చేసినట్లు నా దృష్టికి వచ్చిన అట్టి మిల్లర్లపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని తెలిపారు. చెప్పారు. చేగొమ్మ సొసైటీ సిబ్బంది రైతులకు అన్ని రకాల సహాయ సహకారం అందజేయటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అన్నదాతలు ఎవరూ కూడా దళారులను నమ్మి వడ్లను తక్కువ రేటుకు అమ్ముకొని నష్టపోవద్దని సూచించారు. రైతులు అపోహలు నమ్మి నష్టపోవద్దని సూచించారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు అన్నివిధాలా సహాయస హకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ బడేటి శ్రీను, సీఈవో రామకృష్ణ, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కొండపర్తి సురేష్, చేగొమ్మ మాజీ ఉప సర్పంచ్ బత్తుల నాగేశ్వరరావు, రైతు నాయకులు నర్రా కోటయ్య, మద్దినేని మోహన్ రావు, వెంకన్న, మల్లెబోయిన లింగయ్య, కేశవాపురం గ్రామస్తులు పోటు లెనిన్, తిరుమలరావు, రైతులు పాల్గొన్నారు.

## రోటరీ నగర్ లో మామిడి పండ్ల రైతు బజార్



ఖమ్మం జిల్లా బ్యూరో/మే 01(తరంగాలు) ఖమ్మం:
ఖమ్మం జిల్లా పట్టణవాసులకు కార్బైడ్ రహిత మామిడి పండ్లను అందుబాటులో ఉంచడానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,ఉద్యాన శాఖ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రోటరీ నగర్ నందు మామిడి రైతు బజార్ ను ఏర్పాటు చేయడం జరిగింది.మామిడి రైతు బజార్లో ఉత్సాహవంతులైన ఆదర్శ రైతులు అందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే కార్బైడ్ రహిత మామిడి అనగా సహజ సిద్ధంగా రైపనింగ్ చాంబర్లో మాగించిన పండ్లను విక్రయించడానికి అందుబాటులో ఉంచారు.ఈ రోజు మామిడి మార్కెట్ లో బంగినపల్లి,హిమాయత్,చిన్న రసాలు,పంచదార రసాలు,ముంత మామిడి రకాలు పచ్చడి కాయలు అందుబాటులో ఉన్నవి.ప్రతి రోజు ఉద్యాన అధికారుల పర్యవేక్షణ లో నిర్వహించబడుతుంది.కనుక ప్రజలు వీధి వ్యాపారుల ప్రాంగణం,రోటరీ నగర్ నందు ఏర్పాటు చేసిన మామిడి రైతు బజార్లో కార్బైడ్ రహిత మామిడి పండ్లు కొనుగోలు చేయగలరని జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.మధుసూదన్ తెలిపారు.

## కార్మికుల ఐక్యత కోసం పోరాడాలి



సంగెం మే 1( తరంగాలు)మండలంలోని కాపుల కనపర్తి సెంటర్లో మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హమాలీ సంఘం అధ్యక్షులు శాతాల సంపత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి మేడే దినోత్సవం, కార్మికుల ఐక్యతను ఘనంగా నిర్వహించుకున్నా. ఈ సందర్భంగా శాతల సంపద మాట్లాడుతూ కార్మికులు 8 గంటల పని విధానాన్ని సాధించి నేటితో 139 సంవత్సరాలు మే ఒకటో తారీఖున రిక్రియేషన్ విధానాన్ని సాధించుకొని మే ఒకటో తారీకు మే డేను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులందరూ ఒకరికొకరు మే డే కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ వారి యొక్క ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పసునూరి సారంగపాణి, సుతారి బాలకృష్ణ, సదిరం చంద్రమౌళి, సదిరం సారంగం, హమాలి సంఘం క్యాషియర్ చాగంటి రంజిత్, సభ్యులు సదిరం ఏలియా, శాతల శీను, మేకరి యాకయ్య, బొబేగాని శీను, కోల రాజు, సదరం శీను, వెల్దండ సాంబయ్య, జంపులు, సంపత్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో

# అన్నదానం కర్యక్రమం..

**సూర్యచంద్ర పుట్టినరోజు సందర్భంగా**
**నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**
**డా " సీత మహాలక్ష్మి దంపతులు..**



కేసముద్రం,మే 01,(తరంగాలు)
మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ – డా " సీత మహాలక్ష్మి గార్ల కుమారుడైన సూర్యా చంద్ర (సన్నీ) గారి పుట్టిన రోజు సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో శ్రీ సూర్య చంద్ర శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు అన్నదానం చేయడం జరిగింది...ఈ కార్యక్రమనికి ముఖ్య అదితిగా మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ గారి సతీమణి డా " సీత మహాలక్ష్మి పాల్గొన్నీ అందరికి అన్నం వడ్డీచారు మరియు కార్మికలతో కలసి భోజనం చేశారు...ఈ సందర్భంగా డా " సీత మహాలక్ష్మి మాట్లాడుతూ మా కుమారుడైన సూర్య చంద్ర పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మీ అందరి ఆశీస్సులు మా కుటుంబం పైన ఉండాలి అన్ని కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్ , మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి , మాజీ ఎంపీపీ వొలం చంద్రమోహన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ , మాజీ అధ్యక్షుడు హరీశ్ నాయక్ , పట్టణ అధ్యక్షుడు వీరు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి , ఇంటికన్నే మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ కొమ్ము రాహుల్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరాల సంపత్ , వెంకటేశ్వర్లు యాదవ్ , అశోక్, వెంకన్న , తరుణ్ నాయక్, రమేష్ , మహిళా నాయకురాలు మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి
- గ్రామాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు గర్భిణులకు అవగాహన



ఖమ్మం జిల్లా బ్యూరో/మే 01(తరంగాలు) ఖమ్మం:పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారి పట్ల సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం రఘునాథపాలెం మండల కేంద్రంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్యసేవలు,గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు,ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు.పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవలు,రాబోయే వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు,స్థానికంగా వచ్చే రోగాలు వాటి పై వైద్య సిబ్బంది చేపట్టే నివారణ చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,డాక్టర్లు,సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి,పల్లె దవాఖానలో,ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని,గ్రామ పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని,ఏఎన్ఎంలు దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని,మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని,పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం,సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు.ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని,ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు.ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని,ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు.మందుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు.ఆనతరం 108 అంబులెన్స్ ను పరిశీలించి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు వారు ప్రాథమికంగా అందించే చికిత్స విధానం అడిగి తెలుసుకున్నారు.ఇంక ఏమైనా వసతులు, వైద్య అవసరాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మీరు రోగులకు అందించే సహాయం ఎంతో విలువైనదని వారిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మే 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ**


**ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి**

**మధ్యాహ్నం 1.30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేయడం జరుగుతుంది**

**నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి**

**2739 మంది అభ్యర్థులకు 6 పరీక్షా కేంద్రాలు సిద్ధం**

**పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్,ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదు**



ఖమ్మం జిల్లా బ్యూరో/మే 01(తరంగాలు) ఖమ్మం:వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్,కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నీట్ యు.జి.ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...ఖమ్మం జిల్లా పరిధిలో మే 4న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే నీట్ యు.జి.ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలనీ,పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.పరీక్షకు ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని,సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు.మే 4న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామని,మధ్యాహ్నం1.30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని,అభ్యర్థులంతా తప్పనిసరిగా మధ్యాహ్నం1.30 లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ అవుట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని,అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని,పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని,అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు %ష్ట్రజూం://అవవ్.ఖ్తు.అఱఎ.ఱఅ% పోర్టల్ నుంచి నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని,అభ్యర్థులు ముందుగానే అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డు,2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,పోస్ట్ కార్డు సైజు ఫోటో,ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్,పాన్ కార్డ్,రేషన్ కార్డ్,డ్రైవింగ్ లైసెన్స్,పాస్పోర్ట్...) తప్పనిసరిగా తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్,బ్లూటూత్,స్మార్ట్ వాచ్,ఇయర్ ఫోన్,ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని,షూస్,బెల్ట్,ఆభరణాలు ధరించవద్దని,హాఫ్ హ్యాండ్స్ షర్ట్స్ వేసుకొని రావాలని,మధ్యాహ్నం1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని,గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించమని,అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి,నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి నరేంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను వెంటాడుతున్న వానగండం

### పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలు

### భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో మామిడి, బొప్పాయికి నష్టం

వరంగల్,మే1:చెడగొట్టు వాన రైతులను వెంటాడుతోంది. ఇటీవల పలు జిల్లాలో కురుస్తున్న వడళ్ల వానకు రైతులు ఆగమాగం అవుతున్నారు. రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మామడి పంటలు వానలకు దెబ్బతిన్నాయి. భూపాల్‌పల్లి జిల్లాలో పలు మండలాల్లో అకాల వర్షం మామిడి పంటను దెబ్బతీసింది. ఈదురుగాలుతో రాళ్లు పడడంతో చేతికొచ్చిన వడ్లు పొలంలోనే రాలిపోయాయి. చాలాచోట్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వరితో పాటు మక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు కూడా దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లోని మామిడి కాయలు నేలరాలాయి. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు. అయితే తమకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు. ఖమ్మం జిల్లాలో పలుచోట్ల అకాల వర్ష్యాలతో బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. వర్ష్యాలకు పంట నేలకూలింది. దాదాపు పది లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. కారేపల్లి మండలంలో ఇలా పంటలు దెబ్బతిన్నాయి.

అలాగే పలు జిల్లాల్లో అక్కడక్కడా మరోమారు అకాల వర్షాలు అన్నదాతను అతలాకుతలం చేశాయి. ఇప్పటికే కురిసిన భారీ వడగళ్ల వాన రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. మళ్లీ బుధవారం సాయంత్రం పలు జిల్లాలోని చాలా ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు చాలా వడగళ్లు పడ్డాయి. పంటలు దెబ్బతినగా, కోసి ఆరబోసిన వడ్లు మరోసారి తడిశాయి. జిల్లాలోని ఆయా గ్రామాల్లో కోసి కొనుగోలు సెంటర్లు, రోడ్లపై ఆరబోసిన వడ్లు వరదల్లో కొట్టుకుపోయాయి.

## కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

### కెటిఆర్ మేడే శుభాకాంక్షలు



హైదరాబాద్,మే1 కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీ-స్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దాం!' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పాతపద్ధతిలో విఐపి బ్రేక దర్శనాలు

తిరుమల,మే1తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల కొత్త షెడ్యూల్ గురువారం నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. అయితే రాత్రి వేళల్లో కంపార్టుమెంట్లలో వేచి ఉండే భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించాలనే ఉద్దేశంతో గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చారు. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 గంటల నుంచి 10 గంటలోపు దర్శనం చేయిస్తున్నారు. ఇక, రెండవ నైవేద్యం గంట.. అంటే ఉదయం 10 గంటల తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు దర్శనం చేయిస్తున్నారు. దాదాపు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో పూర్వపు విధానాన్ని అమలుచేయాలని తీర్మానించింది.

ఇందులో భాగంగా గురువారం నుంచి తిరిగి పాత పద్ధతిలో బ్రేక్ దర్శనాలను ప్రవేశపెట్టేందుకు టీటీడీ సిద్ధమైంది. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను ఉదయం 7.30 గంటల లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించి తిరిగి 10.15 గంటల నుంచి 11.30 గంటలలోపు శ్రీవాణి, టీటీడీ ప్రస్తుత, రి-టైర్డ్ ఉద్యోగులకు దర్శనం కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇక సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలనూ గురువారం నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుంది.

# ప్రధాని సమక్షంలో అమరావతి పునర్నిర్మాణ పనులు

### మాజీ సిఎం జగన్‌కు ఆహ్వానం పలికిన ప్రభుత్వం





అమరావతి,మే1 ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునరుజ్జీవన పనులకు ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వ ఆహ్వానం పంపించింది. అమరావతి రీ లాంచ్ పనుల ప్రారంభోత్సవం కోసం మే2వ తేదీన ముహూర్తం నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమరావతి పనులను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతోంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా ఈ పనులను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది.

ఇందులో భాగంగానే మే 2వ తేదీన జరగనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు హాజరు కావాలని జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వం ఆహ్వానపత్రికను పంపించింది. తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లి ప్రొటోకాల్ అధికారులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ని(బుధవారం) సాయంత్రం జగన్ ఇంటి దగ్గర లేకపోవడంతో ఆయన పీఏ కే. నాగేశ్వరరెడ్డికి ఆహ్వాన పత్రికను ప్రొటోకాల్ అధికారులు అందించారు. గతంలో కూడా అమరావతి ప్రారంభోత్సవానికి చంద్రబాబు ప్రభుత్వం ఆహ్వానం పంపించిన జగన్ మాత్రం రాలేదు. అయితే రేపటి కార్యక్రమానికి జగన్ వస్తారా రారా అనే విషయం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు రాజధానులను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ప్రభుత్వం అమరావతి రాజధాని పనులను ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. ఈ మేరకు చర్యలు చేపట్టింది. రాజధాని అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మే 2వ తేదీన పర్యటించనున్నారు. అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. మోదీ పర్యటన సందర్భంగా ఏపీ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ ఏర్పాట్లను దగ్గరుండి మంత్రి నారాయణ పర్యవేక్షిస్తున్నారు.

ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికార ులకు మంత్రి నారాయణ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ప్రధాని సభకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి అయినట్లు తెలుస్తోంది.

## జగన్ రాబందుల పార్టీ అధ్యక్షుడు: నిమ్మల



అమరావతి,మే1 మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైసిపికి కాదు రాబందుల పార్టీకి అధ్యక్షుడని ఎపి జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ప్రకృతి విపత్తు వల్ల జరిగిన ప్రమాదాన్నీ రాజకీయం చేస్తారా? అని నిమ్మల ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో నిమ్మల పర్యటించారు. మన రైతు-మన రామానాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బారికేడ్లు, పరదాలు, ముందస్తు అరెస్టులతో నాటి జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. రాజధాని పునర్నిర్మాణం..రేపటి రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రైతుల త్యాగంతో, ప్రతి పౌరుడు గర్వించేలా రాజధాని నిర్మాణం జరుగుతుందని రామానాయుడు పేర్కొన్నారు.

## మామిడికాయల వ్యాపారి దారుణ హత్య

తిరుపతి,మే1 తిరుపతి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. పాకాల మండలం దామలచెరువులో మామిడి కాయల వ్యాపారి హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని దుండగులు ఆయనపై తీవ్రంగా దాడి చేసి హత్య చేశారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మామిడి కాయల వ్యాపారి సత్రాల అశోక్ పై దుండగులు రాయితో తీవ్రంగా దాడి చేసి హతమార్చారు. అనంతరం అతని వద్దనున్న బంగారం అపహరించుకొని పోయారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఈ దారుణమైన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మేడే స్ఫూర్తితో పోరాటం చేద్దాం

### విద్యుత్ ఉద్యోగుల యూనియన్ నేతల పిలుపు

విజయనగరం,మే1 పోరాట దినం మేడే స్ఫూర్తితో విద్యుత్ ఉద్యోగులు హక్కులు,సమస్యలపై పోరాడదామని అందుకు విద్యుత్ ఉద్యోగులు సిద్ధం కావాలని విద్యుత్ ఉద్యోగులు యూనియన్ లక్ష్మణరావు, ప్రసాదరావు, రాజేంద్ర ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. గురువారం యూనియన్ కార్యాలయంలో జెండాను సీనియర్ నాయకులు ప్రసాదరావు ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద విద్యుత్ శాఖ సూపరెండెంట్ ఇంజినీర్ మువ్వల లక్ష్మణరావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు- చేసిన మజ్జిగ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా మేడే అంటే కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు దినోత్సవం అన్నారు. నాటి కార్మికులు పోరాట ఫలితంగా అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు.నేడు అదే స్ఫూర్తితో హక్కులు, పీఆర్సీ వంటి సమస్యలపై పోరాడదామని అందుకు ఉద్యోగులు సిద్ధం కావాలని కోరారు. హక్కులు కాపాడుకోవడం అనేది మన బాధ్యత అన్నారు. నా పరిధిలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. అదే విధంగా శాఖ పరంగా ప్రజలకు అందించే సేవల్లో ఉద్యోగుకు ఇదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. కార్యక్రమంలో రూరల్ ఈ ఈ సురేష్ బాబు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం

### ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు



హైదరాబాద్,మే1బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు-భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## పలకరిస్తూ.. పెషన్లు పంచిన కలెక్టర్

విజయవాడ,మే1 ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని రామలింగేశ్వరనగర్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దాయనా బాగున్నారా.. పెన్షన్ సమాయానికి అందుతోందా?, ఆరోగ్యం ఎలా ఉంది? ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? అంటూ లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,28,388 పెన్షన్లకు రూ. 98.14 కోట్లు- మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.

## కార్మికుల పక్షమే కూటమి లక్ష్యం

**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల ప్రతినిధి మే 01 :కార్మికుల పక్షమే కూటమి లక్ష్యం అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మన ందరెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అన్నీ రంగాల కార్మి కులకు ఓ ప్రకటనలో శుభాకాం క్షలు తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేసి, వారికి వెన్నుదండుగా నిలబడేలా కొత్త రకం పాలనకు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొ న్నారు. నాలా చట్టం రద్దు చేసి.., ఉచిత ఇసుక విధానానికి తీసుకురావడం ద్వారా భవన రంగ కార్మికులతో పాటు ఆధారిత రంగాల కార్మికులను సైతం ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతోందని స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు తీసుకొచ్చి అన్నీ ప్రాంతాల్లో పారిశ్రామిక తోడ్పటునిచ్చి.., పెద్దఎత్తున ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## వడదెబ్బకు బుధవారం రోజు పనికి వెళ్లిన ఉపాధి కూలీ మృతి



వరదయ్యపాలెం మే 1: వడదెబ్బకు ఉపాధి మహిళా కూలి మృతి చెందిన సంఘటన వరదయ్యపాలెం మండలంలో చోటుచేసుకుంది.మండలంలోని కంచరపాలెం గ్రామానికి చెందిన ముదులమ్మ (64) బుధవారం ఉదయం ఉపాధి పనులకు వెళ్ళింది.పని ప్రదేశంలో వడదెబ్బ సోకి అస్వస్థతకు గురైంది.గమనించిన తోటి కూలీలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఆస్పత్రికి తరలించారు. శ్రీకాళహస్తి లోని ప్రైవేట్ ఆస్పత్రి కి చికిత్స కోసం తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు మరణించి నట్లు ధృవీకరించారు.ముద్దులమ్మ మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు . ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్న గ్రామ ప్రజలు... గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## మే డే సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులను సన్మానించిన జనసేన నాయకుడు : ప్రేమ కుమార్.



౹ కూకట్పల్లి ప్రతినిధి, మే 1: అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా మోతీ నగర్ కూడలి ,ఎర్రగడ్డ రోడ్డు, హైదరాబాదు వద్ద జనసేన నాయకుడు దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ గారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని %+నవీజ ,౦+=జ, ఝివతీ ఔశీతీ౦, ౹ాశీఝ్రీ ఎవజుఖతీఎవతే ఔ జుశ్రీవచీతీఅఏ౦% కార్మికులకు శాలువా వేసి సన్మానించి , రోజు కూలీలకు %ఔ ాఔశీ ఱతీఱఅవతీ౦% కు పండ్లు పంపిణీ చేసినారులేఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, యువత, సామాజిక సేవ చేస్తున్న పెద్దలు , వీర మహిళలు %ఔ% కాలనీల ప్రతినిధులైన వారు పెద్ద ఎత్తున హాజరైనారు.

# దేశంలోనే రాహుల్ గాంధీ విజన్ అమలు కాబోతుంది

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

కూకట్పల్లి ప్రతినిధి, మే 1: ‘ కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి డిమాండ్ కు తలొగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

జనగణనతో పాటు కులగణన చేయాలనీ కేంద్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, అధికార ప్రతినిధి లింగం యాదవ్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ 1931 లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగింది.. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లో కుల గణన చేపట్టడం తెలంగాణ ప్రభుత్వ విజయం. దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాము. కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ డిమాండ్ కు తలొగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం అని, దేశంలో 90 శాతం ఉన్నపేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ బలమైన డిమాండ్ తో.. కులగణన చేపట్టి, వారి జనాభాకు తగ్గట్టుగా వాటా పంచాలన్న ఆయన న్యాయమైన డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. అయితే కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కుల గణన చేపట్టి, న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు లభించాల్సిన వాటాను అందించాల్సిన అవసరం ఉన్నది. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ లాగా భావించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే కులగణన చేపట్టడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని డిమాండ్




చేస్తున్నాం. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. 50% రిజర్వేషన్ల పరిమితిని బద్దలు కొట్టే సమయం ఆసన్నమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో దక్కాల్సిన వాటా కోసం కుల గణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాల్సిన అవశ్యకత ఏర్పడింది అన్నారు. రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకుని అమలు చేయాలి. కుల గణన సొంత గుప్పిట్లో పెట్టుకోకుండా.. జనాభా ప్రాతిపదికన సంపద పంచాలి అన్నారు. బీసీ కులగణన అంటే చేయలేరని ఎగతాళి గా చూశారు. హైడ్రా కూడా దేశంలో ఆదర్శంగా నిలవబోతుంది అని, మేడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికులకు ఒక ముసాయిదాను తెస్తుంది. దీనితో తెలంగాణ లో 40వేల మంది కార్మికులకు న్యాయం జరుగుతుంది అన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గ్రామాలలో ఉపాధి హామీ పనులు, మౌలిక సదుపాయాల కల్పన ఒక వరం

**జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు తీరు బాగుంది : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

తిరుపతి, మార్చి 29 : జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బాగా అమలు జరుగుతోందని కూలీలకు ఉపాధి కల్పన, పని ప్రదేశాల్లో వసతుల కల్పన, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన సుస్థిరత అమలు బాగా జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని విసి హాల్ నందు జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 లో అమలు తో సాధించిన ప్రగతి పై మరియు 2025-26 సం. ప్రణాళికలపై కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లా కలెక్టర్, డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్ లతో కలిసి మీడియా ప్రతినిధులతో ప్రెస్ మీట్ నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బాగా అమలు జరుగుతోందని కూలీలకు ఉపాధి కల్పన, సరాసరి వేతనం మరియు మౌలిక వసతుల కల్పన ద్వారా సుస్థిర ఆస్తుల కల్పన బాగున్నాయని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా ఉపాధి హామీ పనులు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సుస్థిర ఆస్తుల ఏర్పాటు ఒక గొప్ప వరం అని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారాలి జిల్లాలో 1.72 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి తద్వారా పెద్ద ఎత్తున గ్రామీణ మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. కూలీలకు పని కల్పించడంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4853 చెరువులలో పూడిక తీత మరియు పునరుద్ధరణ పనులు చేపట్టి 450 కోట్ల లీటర్ల నీటిని భూమిలోకి ఇంకింపజేసి రూ.124 కోట్ల రూపాయలు కూలీలకు వేతనాలుగా చెల్లించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి/ఎస్.టి ఒక్కు డీరెస్సన్/ చిన్నకారు రైతుల పొలాలలో 1064 పంట కుంటలు నిర్మించి రూ.6 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందని, ఫీడరు కాలువలు మరియు పంట కాలువలలో సుమారు 1920 కిలోమీటర్లు పూడిక తీసి తద్వారా 46 కోట్ల రూపాయలు కూలీలకు వేతనాల రూపంలో చెల్లించడం జరిగిందని అన్నారు.

803 ఎస్.సి/ఎస్.టి మరియు సన్న / చిన్నకారు రైతుల పొలాల్లో కందకాలు త్రవ్వి రూ. 48 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించామని, 827 మంది ఎస్.సి / ఎస్.టి మరియు సన్న / చిన్నకారు రైతుల పొలాలల్లో 1211 ఎకరాల పండ్ల తోటల (మామిడి,కొబ్బరి, జామ, సపోట, నిమ్మ, మునగ మరియు రోజా/ మల్లి పూలు) పెంపకం కొరకు రూ. 2.60 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో అలాగే 71.42 లక్షలు మెటీరియల్ రూపంలో చెల్లించడం జరిగిందని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకి ఇరువైపులా 30 కిలోమీటర్లు మొక్కల పెంపకం చేపట్టి 15 లక్షలు వేతనాల మరియు మెటీరియల్ రూపంలో చెల్లించామని తెలిపారు. 1500 మంది ఎస్.సి/ఎస్.టి మరియు సన్న / చిన్నకారు రైతులకు పశువులకు షెడ్లు నిర్మించి 20 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని, మొత్తంగా అన్ని రకాల పనులకు గాను కూలీలకు వేతనాల రూపంలో రూ. 260 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయల కల్పనలో బాగంగా రూ.100 కోట్లు వెచ్చించి గ్రామాలలో సి.సి రోడ్ల నిర్మాణము
- 209.75 కి.మీ, తారు రోడ్లు - 3.8 కి.మీ, మెటల్ రోడ్లు -2.76 కి.మీ, టూరిసం రోడ్లు -6.24 కి.మీ మరియు వ్యవసాయ గోడౌన్ రోడ్లు 2.01 కి.మీ జిల్లా చరిత్రలో ఇప్పటి వరకు లేని విదంగా పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

## కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**



కూకట్పల్లి ప్రతినిధి, మే 1: “ దేశ నిర్మాణంలో కీలక భూమికలైన కార్మికులు, వారి శ్రమను, శక్తిని ప్రతి ఒక్కరం గుర్తించి, గౌరవించాల్సిన అవసరం ఉంది – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. “

ఈ రోజు ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అనంతరం పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసారు. కార్మికులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పలు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదు.. శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ‘ మేడే ‘ అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉదయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శ్రమకి తగిన గౌరవం లభించాలి.

వృద్ధి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కలిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, %ాాలీజు% వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

మంథనివివేక: మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.కరీంనగర్ లోని పార్చ్యూన్ మెడికేర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సుమారు 300 మందికి పైగా గుండెకు సంబంధించి 2%ఎ%,ఈకో, ఈసీజీ, రక్త మధుమేహ పరీక్షలు నిర్వహించారు. సహాయ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆప్తమాలజిస్ట్ బుద్ధార్తి సతీష్ కుమార్ కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, సహాయ కార్యదర్శులు కిషన్ యాదవ్, మాటేటి కుమార్,కోశాధికారి గడిపల్లి అజయ్, సలహాదరుడు నాగెల్లి రాజబాబు, మండల కన్వీనర్ సిలివేరీ మహేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి వాసు,కార్యవర్గ సభ్యులు గువ్వల రమేష్, ప్రెస్ క్లబ్ సభ్యుమీడియా మిత్రులు అందరూ సమిష్టిగా ఉండాలన్నారు.

## కాంగ్రెస్ చేసిన బీసీ జనగణనకు శాస్త్రీయత లేదు: ఈటల రాజేందర్



హైదరాబాద్
కాంగ్రెస్ చేసిన బీసీ జనగణనకు శాస్త్రీయత లేదని, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జనాభా తగ్గించి చూపించి బీసీ సంఘాలు ఆ జనగణన బంగాళాఖాతంలో వేసాయని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు జనగణన చేయలేదు కానీ ఇప్పుడు చేయాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ఒడ్డు ఎక్కేదాక ఓడ మల్లన్న, ఎక్కాక బోడమల్లన్న అనేది కాంగ్రెస్ కి అలవాటని దుయ్యబట్టారు. మోదీ మాట ఇస్తే దేశమంతా నమ్ముతుందని కేంద్రం చేసే కులగణన బీసీలలో రాజకీయ సామాజిక ఆర్థిక విద్యా పరంగా వరంగా మారుతుందన్నారు. నిజమైన సామాజిక న్యాయం అందిస్తున్న పార్టీ ఒక్క బీజేపీ మాత్రమే అని అన్నారు.

## మంథనిలో డివిజన్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు శుభపరిణామం




మంథని :మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం అని పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన మీడియా మిత్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచార సేకరణ చేసి వారికి సమాధానం అందిస్తున్న నాలుగవ స్తంభమైన మీడియా నిరంతరం ప్రభుత్వ లోటు పాట్లను ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపేలా వార్తలు ప్రచురించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ మిత్రులను ఆయన అభినందించారు. మీడియా మిత్రులకు, కార్మికులకు సునీల్ రెడ్డి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పోతరవేణి క్రాంతికుమార్, కృష్ణ, అశోక్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిపై విస్తృత అవగాహన

### పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న పొంగులేటి

హైదరాబాద్,మే1 భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

# సామాజిక సమానత్వాన్ని సాధించడానికే కేంద్ర ప్రభుత్వం కులగణన..

## బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్

హైదరాబాద్
కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణనను జరపడం, సామాజిక సమానత్వాన్ని సాధించడానికి బిజెపి తీసుకున్న సంకల్పం అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. దేశంలో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. జనగణనతో పాటు కులగణన కూడా చేపట్టాలని నరేంద్ర మోదీ సర్కారు నిర్ణయించిందని తెలిపారు. ఈ నిర్ణయంపై బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.సామాజిక సమానత్వం సాధన "మోదీ సర్కార్ కులగణన నిర్వహించడం సామాజిక సమానత్వం లక్ష్యానికి దోహదం చేస్తుందని, అందరికీ న్యాయం చేయడం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ ఇతర ప్రతిపక్షాల చరిత్ర, సామాజిక గణన పై కేవలం రాజకీయ ప్రయోజనాల కోసంగానే మిగిలిపోయాయని విమర్శించారు. మోదీ సర్కార్ కులగణనను పారదర్శకంగా, సరైన పద్ధతిలో నిర్వహించడానికి సంకల్ప బద్ధంగా ఉందన్నారు. కులగణన ద్వారా ఎస్సీ/ఎస్టీ వర్గాలకు ఉన్న వివిధ రకాల అవసరాలను సమగ్రంగా అర్థం చేసుకోవడం, అణగారిన వర్గాలకు మరింత ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించ బడతాయన్నారు.గతంలో కాంగ్రెస్, ఆర్‌జేడీ వంటి పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం ఒక్కొక్క రాష్ట్రంలో కులగణన సర్వేలు చేయడం జరిగిందన్నారు. దీంతో పారదర్శకత లేకుండా అది రాజకీయ యుద్ధానికి దారి తీశాయని ఈ సందర్భంగా కుమార్ గుర్తు చేశారు.కేంద్రం 2023 నుంచి ఈ కార్యాచరణను చేపడుతోందని . ఈ నిర్ణయం సామాజిక న్యాయం సాధించడానికి దోహదం చేయడమే కాకుండా, ప్రతి వర్గం, ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి కూడా మంచి మార్గం అవుతుంది. కులగణనకు సంబంధించి గడిచిన అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాలు చేసింది. మోదీ సర్కారు మాత్రం ఇప్పుడు సామాజిక న్యాయం సాధన కోసం క్రమశిక్షణతో



పారదర్శకంగా పని చేస్తోందన్నారు. ఈ నిర్ణయం దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతి వర్గానికి పునరుద్ధరణ చిహ్నంగా నిలుస్తుందని సామాజిక న్యాయాన్ని పొందు పరిచేందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి బిజెపి ఎస్సీ మోర్చా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## కంటి తుడుపు చర్యగా తాము సర్వేలు చేయబోం: ఎంపి లక్ష్మణ్



హైదరాబాద్ ఒబిసిలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి మొసలి కన్నీరు కారుస్తున్నారని బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆరోపించారు. కులగణనకు కాంగ్రెస్ ఎప్పటి నుంచో వ్యతిరేమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓట్ల కోసమే తెలంగాణలో కుల గణన సర్వే చేపట్టారని ధ్వజమెత్తారు. చేసిన సర్వే వివరాలు పబ్లిక్ డొమైన్ లో ఎందుకు ఉంచలేదని ప్రశ్నించారు. కంటి తుడుపు చర్యగా తాము సర్వేలు చేయబోం అని ఎంపి లక్ష్మణ్ స్పష్టం చేశారు.

## ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలి...

### జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్.




పెద్దపల్లి ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని పెద్దపల్లి జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా తోటి డాక్టర్లు ఉద్యోగులతో కలిసి పెద్దపల్లి డిఎంహెచ్ఓ అన్న ప్రసన్న కుమారిని కలిసి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రైవేట్ ఆస్పత్రిని తనిఖీ చేయడానికి వెళ్లిన డిఎంహెచ్ఓపై దాడికి పాల్పడడం అమానుష చర్య అని అన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా స్కానింగ్ మిషన్ ను నడిపిస్తున్నారని అందిన సమాచారం మేరకు జిల్లా వైద్యాధికారిని పట్ల హాస్పిటల్ యాజమాన్యం ఇచ్చిన తీరు సాయిని కాదన్నారు. అలాగే అధికారినిపై తమ సిబ్బందితో అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించారు.

## కాచిగూడ రైల్వే స్టేషన్ లో కూలీల కార్మికుల దినోత్సవం



హైదరాబాద్ : మే డే సందర్భంగా కాచిగూడ రైల్వే స్టేషన్ లో పనిచేసే కూలీలతో శివసేన, కామ్ ఘర్ సేన ఆధ్వర్యంలో కార్మికుల దినోత్స వం వేడుకలు జరుపు కున్నారు. పోరాటాల ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందని, కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఇది అని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి ఆంధ్రపు సుదర్శన్ అన్నారు.కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే సంస్థ కూలీలను ఆదుకోవాలని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్,నగర ఉపాధ్యక్షులు వంశీధర్,కన్నయ్యా సాహు వీరేష్,శ్రీనివాస్ మల్లేష్ శ్రీశైలం సి హె మల్లేష్ వెంకటేష్ రమేష్ పవన్ మహేష్ ఈ మల్లేష్ నర్సింహా శేఖర్ రాజు గోపాల్ అశోక్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీల విషయంలో కేంద్రం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి...

### కగార్ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్



హైదరాబాద్ : ఆదివాసీల విష యంలో కేంద్రం రాజ్యాంగ బద్ధంగా వ్యవ హరించాలని మంత్రి సీతక్క తెలిపారు. కేంద్ర బలగాల ఆంక్షలతో ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలు సీతక్కను కలవడంతో ఆమె మీడియాతో మాట్లాడారు. ఆదివాసీలు జీవనాధారం కోల్పోయేలా కేంద్ర బలగాలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. కగార్ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులతో కేంద్రం శాంతిచర్చలు జరపాలని కోరారు. ఆదివాసీల జీవనానికి ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.మధ్య భారతంలో ఆదివాసులకు ఎక్కువగా బతుకుతున్నారని వారిని ఇబ్బంది గురి చేయడం మోడీ ప్రభుత్వానికి మంచిది కాదని హితువు పలికారు. అడవితో ఆదివాసీలకు అనుబంధం ఉందని, వేసవి కాలం వచ్చిందంటే ఇప్ప పువ్వు వాళ్ల జీవనాధారంగా ఉందని, అడవిలో వెళ్లకుండా ఆదివాసీలను భద్రతా బలగాలు అడ్డుకుంటున్నాయని దుయ్యబట్టారు. తునికాకు, ఇప్ప పువ్వు సేకరణ అనేది ఆదివాసీలు జీవనం విధానం అని, ఇలాంటి వాటికి అడ్డంకులు సృష్టించవద్దని కేంద్రాన్ని మంత్రి సీతక్క కోరారు. ఆదివాసీల హక్కుల కోసం చాలా పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. మావోయిస్టులు మతోన్మాదులు కాదు అని వారితో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీతక్క డిమాండ్ చేశారు. కేంద్రమే ఆదివాసీలకు రక్షణ కల్పించాలని మోడీ ప్రభుత్వాన్ని కోరారు.

# వేవ్స్ సమ్మిట్‌లో ఒక్కటైన తారలు

నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ -వేవ్స్ ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు అయ్యారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్,రణ్‌బీర్ కపూర్,దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.




# ఆచితూచి అడుగులేస్తున్న విశ్వక్‌సేన్



టాలీవుడ్ యంగ్ హీరోలలో మాస్ క దాస్ విశ్వక్ సేన్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. లైలా డిజాస్టర్ తో కాస్త డిస్పాయింట్ అయిన విశ్వక్ సేన్ ఇప్పుడు చేయబోయే సినిమాల పట్ల ఆచి తూచి అడుగులు వేస్తున్నాడు. ఈ సారి ఎలాగైనా సూపర్ హిట్ కొట్టాలని కసితో ఉన్నాడు విశ్వక్ సేన్. బూతు, వల్గారిటీ లేకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టు-కుని సినిమాలు చేస్తున్నాడు విశ్వక్. అందులో భాగంగా జాతి రత్నాలు దర్శకుడు కెవి అనుదీప్ తో ఫంకీ అనే చేస్తున్నాడు. సితార ఎం-టె-÷-టంల్గ÷న్మెట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు మరి కొన్ని కథలు వింటున్న విశ్వక్ సేన్ మరో సినిమాను కూడా లాక్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాకు కల్ట్ అనే -టైటిల్ కూడా రిజిస్టర్ చేసినట్టు సమాచారం. దర్శకుడు తదితర వివరాలు ఏవి తెలియలేదు కానీ ఈ సినిమాను మాజీ మంత్రి శ్రీనివాస యాదవ్ తనయుడు నిర్మిస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబందించి ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనులు చక చక జరుగుతున్నాయట. మిగిలిన వివరాలను త్వరలో అధికారకంగా ప్రకటించనున్నారు.

# శ్రీవిష్ణు సింగిల్ మూవీ డైలాగ్‌ల వివాదం

## మంచువిష్ణుకు క్షమాపణలు చెప్పిన శ్రీవిష్ణు

టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు హ్యాట్రిక్ హిట్స్ తో దూసుకెళ్తున్నాడు. సినిమా సిన్మాలు తన మార్కెట్ పరిధి పెంచుతుంటూ తనకంటూ మినిమం గ్యారెంటీ మార్కెట్ ఉండేలా చేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమా సింగిల్. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద సమర్పణలో డైరెక్టర్ కార్తిక్ రాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హాట్ బ్యూటీ కేతికా శర్మ, లవ్ టుడే భామ ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. వేసవి కానుకగా మే 9న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. అందులో భాగంగా ఇటీవల ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే ట్రైలర్ లో మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమాలోని శివయ్యా డైలాగ్ ను అలాగే మంచు కురిసి పోవడం వంటి కొన్ని డైలాగ్స్ ఇప్పుడు పలు వివాదాలకు కారణం అయ్యాయి. శ్రీ విష్ణు చెప్పిన ఈ డైలాగ్స్ కు కన్నప్ప టీమ్




నొచ్చుకోవడంతో వారికీ క్షమాపణలు చెప్తూ శ్రీ విష్ణు మాట్లాడుతూ మా సింగిల్' మూవీ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచింది. అయితే ట్రైలర్‌లోని కొన్ని డైలాగ్స్ కు 'కన్నప్ప' టీమ్ హర్ట్ అయిందని తెలిసింది. తెలిసిన వెంటనే ఈ వీడియో చేస్తున్నాం. ఆ డైలాగ్స్ ఉద్దేశపూర్వంగా చేసినవి కాదు, అది తప్పుగా కన్వే అయింది. వెంటనే మేము ఆ సన్నివేశాలను సినిమాలో నుండి తొలగించాం.చిరు, బాలయ్య, వెంకటేష్, అల్లు అరవింద్ గారి రిఫరెన్స్ లను పాజిటివ్ గా తీసుకున్నాం. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే సారీ.

# సినిమాల కోసం ఆస్తులు అమ్ముకున్నాం



## మూవీ డిజిస్టర్‌పై రకుల్ భర్త జాకీ భగ్నాని ఆవేదన

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేకపోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు. గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది.

# హిట్ 3లో నాని నట విశ్వరూపం




## చీకటి కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం

తెలుగు ప్రేక్షకులకు ఫ్రాంఛైజీ రుచిని 'హిట్' సినిమాలు బలంగా చూపించాయి. నాని కీలక పాత్రలో 'హిట్: ది థర్డ్ కేస్'తో మూడో చిత్రం విడుదలయ్యింది. ప్రచార చిత్రాలు, ఫ్రాంఛైజీపై ఉన్న నమ్మకం ఈ సినిమాపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. దర్శకుడు శైలేష్ కొలను మూడో సినిమాతో ఎలాంటి ప్రభావం చూపించాడు. క్రూరత్వం నింపుకొన్న అర్జున్ సర్కార్ అనే పోలీస్ పాత్రలో నాని నటన ఎలా ఉందన్నదే సినిమా కథ. అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదే తరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీని వెనుక ఓ పెద్ద నెట్‌వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బిహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేస్ కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్‌ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న ఈ హత్యల వెనుక దాగిన చీకటి కోణాలేమిటి?వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై ఆవిష్కరించారు. ఫ్రాంఛైజీ వచ్చిన తొలి రెండు 'హిట్' సినిమాల్లో పరిశోధనాత్మక కోణమే ఎక్కువ. మూడో కేసుగా రాసుకున్న ఈ కథలో నేర పరిశోధనతో పాటు-, ఓ చీకటి ప్రపంచాన్నీ ఆవిష్కరించాడు దర్శకుడు. భయపెట్టే ఆ ప్రపంచంలోకి హీరో వెళ్లడం, తను అనుకున్న లక్ష్యాన్ని ఛేదించడం ఇందులో కీలకం. అయితే, ఆ చీకటి ప్రపంచాన్ని చూపించిన విధానంలోనే సమస్యలున్నాయి. నాని సినిమాలో అలాంటి ప్రపంచాన్ని చూడటం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. సమాజంలో హింసాత్మక ఆలోచనల్ని మరింతగా ప్రేరేపించినట్టుగా ఉండే ఈ చీకటి కోణం, రక్తం ఏరులై పారే సన్నివేశాలు సున్నిత మనస్తత్వమున్న ప్రేక్షకులకు మింగుడు పడవు. నిజంగా మన చుట్టూ ఉన్న మనుషులకి ఇలాంటి ఆలోచనలు వస్తే ఏమిటనే భయాన్ని పెంచుతుందీ చిత్రం. పలు హాలీవుడ్ చిత్రాల్ని గుర్తు చేసే ఈ కథ, నేపథ్యం... ఓ మంచి క్రైమ్ థ్రిల్లర్ అనుభూతినైతే పంచుతుంది. కథ, కథనాలు చాలావరకూ ఊహకు తగ్గట్టుగా సాగినా నాని నటన, ఆయన పోషించిన అర్జున్ సర్కార్ పాత్ర సినిమాని నిలబెడతాయి. సీటీకే ప్రపంచం ఒకటి ఉందని హీరో కనిపెట్టే సన్నివేశాలు సినిమాకి కీలకం. పద్మవ్యూహంలాంటి ఆ ప్రపంచంలోకి హీరో అడుగు పెట్టడం, అక్కడ చేసే పోరాటం ద్వితీయార్థంలో కీలకం. ఓ గేమ్ తరహాలో సాగే యాక్షన్ ఘట్టాలు సినిమాకి హైలైట్. నాని తనలోని పతాక స్థాయి నటనను ఆవిష్కరించాడు. చాలాసార్లు నాని వన్ మ్యాన్ షో చేశాడు.